## ఆన్‌లైన్ ఎల్సీ యాప్

పెద్దపల్లి, ఏప్రిల్5: విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఆన్‌లైన్ ఎల్సీ (లైన్ క్లియర్) యాప్‌ను ప్రవేశపెడుతున్నామని పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ కంకటి మాధవరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్సీ తీసుకొని పని చేసే సమయంలో మానవ తప్పిదాలు జరుగుతున్నాయని, ఒక ఫీడర్ బదులు మరో ఫీడర్ ఎంచుకోవడం, పంపిణీ వ్యవస్థను సరిగ్గా గుర్తు చేసుకోకపోవడం , సమాచార లోపం, తదితర కారణాలతో ఉద్యోగులకు విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటన్నింటినీ నివారించడానికి ఆన్‌లైన్ ఎల్సీ (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా మానవ తప్పిదాలను నివారించవచ్చని తెలిపారు.

## అపోహలు నమ్మవద్దు

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా టీ జంక్షన్ వద్ద గల రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదని, ప్రజలెవరూ ఇలాంటి అపోహలు నమ్మవద్దని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ జే అరుణశ్రీ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరిఖనిలో రోడ్ల వెడల్పులో భాగంగా టీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తారని అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు ఇలాంటి ప్రకటనలు నమ్మవద్దన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్ పూర్, ఏప్రిల్ 5: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండలాధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్ సూచించారు. సిద్దిపల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించే బహిరంగ సభకు మండలంలో నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేశ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుప తి, మాజీ ఉప సర్పంచులు జాబు సతీష్, పోలుదాసరి సాయి కుమార్, నేతలు నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, రెడ్డి రాయన ర్సు, దండే కిషన్, జాబు శ్రీనివాస్, బైరి అంజయ్యగౌడ్, దీకొం డ కొమురయ్య, కొయ్యడ రవి, రాంపల్లి రవి, చినరాయుడు, తోట రాజ్‌కుమార్, సాన సురేశ్‌కురుమ, తాటికొండ హరీశ్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ, సుధాకర్ ఉన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌తో భేటీ

గోదావరిఖని, ఏప్రిల్ 5: సింగరేణి పర్సనల్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లుతో శనివారం రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ బీ జనక్‌ప్రసాద్ స్థానిక ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో సమావేశమయ్యారు. జనక్‌ప్రసాద్ పలు అంశాలను డైరెక్టర్‌కు విన్నపించారు. సింగరేణిలో దీర్ఘకాలంగా ఒకే స్థానంలో కొనసాగుతున్న అధికారుల బదిలీ పక్రియపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం సీఎండీ ఇచ్చిన పదేండ్ల పరిమితిని ఐదేండ్లకు కుదించాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కార్మికుల రక్షణ కల్పించాలన్నారు. ఇక్కడ ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహరెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, ఉన్నారు.

## స్వాతంత్య్ర సమరయోధుడి కన్నుమూత

ఎలిగేడు ఏప్రిల్ 5: సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు తానిపర్తి కాంతారావు (99) శుక్రవారం అనారోగ్యంతో స్వగృహంలో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వెంటనే పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం సుల్తాన్‌పూర్‌కు చేరుకున్నారు. కాంతారావు పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళుర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కాగా, కాంతారావు 1964నుంచి 1987 వరకు 23ఏండ్లపాటు గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. ప్రస్తుతం స్వాతంత్య్ర సమరయోధుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇక్కడ మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ సంజీవరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నేతలు భాపయ్య, పోచాలు, వినోద్, తిరుపతి, ప్రవీణ్, అంజయ్య ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన


పాలకుర్తి, ఏప్రిల్ 5: కొత్తపల్లిలో శనివారం బసంత్‌నగర్ పోలీసులు సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలను కేంద్రంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నందున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. ఇక్కడ బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి ఉన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక 14వ డివిజన్ చైతన్యపురికాలనీలో శనివారం ఎన్టీపీసీ సీఎస్ఆర్ సహకారంతో చైతన్యపురికాలనీ వెల్ఫేర్ సొసైటీ, కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ సాయిగణేశ్, డాక్టర్ భానుప్రసన్న, అన్వర్ వైద్య బృందం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ మాజీ కార్పొరేటర్ కందుల సతీశ్, కన్నూరి శంకర్, ఎండీ గౌస్, తిరుపతి, రేణిగుంట్ల సురేశ్, తదితరులు ఉన్నారు.

## కొత్త గనులతోనే సింగరేణికి మనుగడ

గోదావరిఖని, ఏప్రిల్ 5: సింగరేణిలో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. శనివారం జీడీకే 2వ ఇంక్లైన్‌లో జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలన్నారు. 2015లో బొగ్గు గనుల జాతీయకరణ చట్టాన్ని ఎంఎండీఆర్ చట్టంగా మార్చడంతోనే సింగరేణికి కొత్త గనులు రావడం లేదన్నారు. తెలంగాణలోని కొత్త గనులను సింగరేణికే ఇవ్వాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం, రంగు శ్రీను, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు మాదన మహేశ్, సంకె అశోక్, సిర్ర మల్లికార్జున్, గండిప్రసాద వెంకట్‌రెడ్డి, సిద్దమల్ల రాజు, వెంకటయ్య, వెంకన్న, మానాల శ్రీనివాస్, రాజు, మల్లేశ్ ఉన్నారు.




గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య



కోల్‌సిటీ: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



ఫర్టిలైజర్‌సిటీ: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా సింగ్



జూలపల్లి: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్

# ఆదర్శం.. జగ్జీవన్‌రామ్

- జిల్లావ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- మహనీయుల స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపు

*మాజీ ఉప ప్రధాని, బడుగు, బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.*



పెద్దపల్లి టౌన్: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు, నాయకులు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 5: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు.ఇక్కడ అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో గంగయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరుప, దళిత సంఘాల నాయకులు బొంకూరి కైలాసం, మామిడిపల్లి బాపయ్య, మాటూరి దుర్గయ్య, పోగుల శేఖర్, నాతరి ప్రభాకర్, శ్రీనివాస్, చిలుక రాజేశం, కల్వల రాజేశం, కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, శ్రవణ్‌కుమార్, ప్రశాంత్, నవీన్, కాంపల్లి మల్లేశ్, అరికిల్ల మల్లేశ్, కల్వల శ్రీనివాస్ ఉన్నారు.

పెద్దపల్లి, ఏప్రిల్5: ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎస్ఈ కంకటి మాధవరావు, ఉద్యోగులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ డీఈలు రవి, ప్రభాకర్, జేవో మౌనిక, కార్యాలయ సిబ్బంది ఉన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మున్సిపల్ మేనేజర్ కట్ట శివప్రసాద్, ఏఈ సతీశ్, టీపీఎస్ వినయ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎలిగేడు, ఏప్రిల్ 5: మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ రేణుక రాజనర్సయ్య, నాయకులు న్యాతరి పోచయ్య, నారాయణ, భాసంపెల్లి వినోద్, రవి యాదవ్, ఆసంపెల్లి శంకర్, జల్లి రమేశ్, చెవుల అజయ్, బాసంపెల్లి రాజేశ్ ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సీపీ అంబర్ కిషోర్‌ఝా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు సతీశ్, ప్రేమ్, శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, ఆర్ఎస్ఐ విశ్వజా, సీసీ హరీశ్ ఉన్నారు.

జూలపల్లి, ఏప్రిల్ 5: మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, సింగిల్‌విండో చైర్మన్లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎస్ఐ సనత్‌కుమార్, బీజేపీ మండలాధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు లోక జలపతిరెడ్డి, దండె వెంకటేశం, మానుమండ్ల శ్రీనివాస్, కొమ్మ పోశాలు, బండి స్వామి, నెరువట్ల సాగర్, మానుమండ్ల సంపత్, నెరువట్ల రామస్వామి, తదితరులు ఉన్నారు.

ఓదెల, ఏప్రిల్ 5: మండల కేంద్రంతోపాటు కొలనూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు మాటూరి రత్నం, నాయకులు సాత్తూరి అనిల్, మాటూరి నర్సయ్య, కొల్లూరి రాజేశం, తదితరులు ఉన్నారు.

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఆర్ఐ శంకర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్వహణలో గోదావరిఖనిలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు మైస రాజేశ్, మాజీ జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్, సీఐ ఇంద్రసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, బొంతల రాజేశ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, ఆయా పార్టీల నాయకులు పులి మోహన్, మంతెన లింగయ్య, కిష్టయ్య, ఆకునూరి బాలఅంకుష్, గద్దల శశిభూషణ్, బొందయ్య, తిప్పారపు శ్రీనివాస్, అడ్డాల రామస్వామి, గట్ల రమేశ్, యుగంధర్, నీరటి శ్రీనివాస్, మారుతి ఉన్నారు.

అంతర్గాం, ఏప్రిల్ 5: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ధర్మారం, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ రూప్లానాయక్, డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి, నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్, కొత్త నర్సింహం తదితరులు ఉన్నారు.

## 11న ఖని బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: 2025-26 సంవత్సరానికి గానూ గోదావరిఖని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఈ నెల 11న ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి కోసనా శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ హైదరాబాద్ ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీ సభ్యులు జాగిరి రాజయ్య, ఘంటా నారాయణ, పింగిళి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ఈ నెల 6న షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 7, 8 తేదీల్లో నామినేషన్లు, 9న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, 11న ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు ఎన్నికలు, తర్వాత ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. జూనియర్ న్యాయవాది బారుపాటి అనిల్‌కుమార్ అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా నియామకం అయ్యారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సర్వేశ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్, ఏప్రిల్ 5: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రైతుబంధు జమ కాలేదని, రుణమాఫీ కాలేదన్నారు. ప్రజా వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కారు తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మోజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ముందస్తు ప్రణాళికలు చేయాలన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మండలం నుంచి దాదాపు 2వేల మందితో తరలివెళ్లి విజయవంతం చేద్దాని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం నుంచి 10వేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఇటీవల నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న పట్టణానికి చెందిన అరెపల్లి సర్వేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు బుర్ర శ్రీనివాస్, సూరశ్యాం, బోయిన రాజమల్లయ్య, కూకట్ల గోపి, అనుమాల బాపురావు, బండి సంపత్, తిరుపతి, శేఖర్, వాసు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపెయిన్ చేపట్టాలి

గోదావరిఖని, ఏప్రిల్ 5: కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధంతిని పురస్కరించుకొని నేటి నుంచి ఈ నెల14వరకు సామాజిక న్యాయం సాధన క్యాంపెయిన్ చేపట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శ్రామికభవన్‌లో జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 10న ఉద్యమనేత విమల రణదీవే జయంతి, 11న సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే జయంతి, 13న జిల్లా కేంద్రంలో బైక్‌ర్యాలీ, 14న అంబేద్కర్ జయంతిని సీఐటీయూ అనుబంధ సంఘాలు కలిసి ఘనంగా క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఇక్కడ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, కారం సత్తయ్య, ఎస్‌కె గౌస్, మహేశ్, సాగర్, ఎస్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



ధర్మారం: పత్తిపాక గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## సన్నబియ్యం పంపిణీ

పాలకుర్తి/కోల్‌సిటీ/జ్యోతినగర్/సుల్తానాబాద్/ధర్మారం, ఏప్రిల్ 5: రామగుండం, ఎన్టీపీసీ పట్టణాలతోపాటు పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ధర్మారం మండల కేంద్రంతోపాటు పత్తిపాక, నర్సింగాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అయితే కార్పొరేషన్ పరిధిలోని కొన్ని డివిజన్లలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని రేషన్ దుకాణాల్లో సమానంగా సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. మరికొన్ని డివిజన్లలో మాజీ కార్పోరేటర్లు, సన్నబియ్యం పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని జవహర్‌నగర్, సుగ్లాంపల్లిలోని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ ప్రారంభించారు.

## ఆర్థిక సాయం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్ ఉపాధ్యాయుడు బాలసాని సత్యనారాయణగౌడ్ మృతి చెందగా, బాధిత కుటుంబానికి పాఠశాల యాజమ్యానం ఆర్థిక చేయూతనిచ్చింది. శనివారం జరిగిన సంస్కరణ సభలో రూ.3.20లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ కంట్రిబ్యూషన్‌ను హైస్కూల్ తరుపున ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ చేతులమీదుగా అందజేశారు. అలాగే ట్రస్మా రామగుండం కార్పొరేషన్ పక్షాన రూ.41వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని అదించారు. ఇక్కడ ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ ఆరుకాల రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు బందారపు యాదగిరిగౌడ్, నాయకులు పరుపాటి అంజారెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, ఆదర్‌సండే సమ్మారావు, చందుపట్ల తిరుపతి రెడ్డి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, జీల రవి, హరీశ్, నాగరాజు ఉన్నారు.

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ప్రజానాట్యమండలి బాధ్యుడు, ఇఫ్టా జాతీయ నాయకుడు కే స్వామి తన జీవిత భాగస్వామి అరుణ వర్ధంతి సందర్భంగా శనివారం గోదావరిఖని బస్టాండ్ సమీపంలోని ఆశ్రమంలో నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ జ్యోతి గాంధీ ఫౌండేషన్ బాధ్యుడు దయానంద్‌గాంధీ, నాయకులు, స్వామి కుటుంబ సభ్యులు, కళాకారులు, ఆశ్రమ నిర్వాహకులు ఉన్నారు.

## పండ్లు పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: రామగిరి మండలం ముస్త్యాలకు చెందిన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ పుట్ట నారాయణ సోదరుడు పుట్ట రాజన్న, సభ్యులు నాగరాజు, రమేశ్, నర్సింగ్ ఉన్నారు.

## 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి

రామగిరి, ఏప్రిల్ 5: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, ఈనెల 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం సెంటినరీకాలనీలోని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం చత్తీస్‌గఢ్‌లో వందలాది మందిని ఎన్‌కౌంటర్ల పేరిట హత్యాకాండకు తెగబడుతుందన్నారు. ఈ హత్యాకాండను ప్రజా సంఘాలు, మేధావులు, ఖండించాలన్నారు. ఇక్కడ నేతలు పీ రమేశ్, రాజనర్సు, లింగయ్య, సంపత్, ఇమామ్, రాజమౌళి, సదయ్య, ఓదెలు, రాజమౌళి, యాకుబ్, కుమార్, శ్రీనివాస్, రమేశ్, సురేశ్ ఉన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో పెద్దపల్లి టాప్

పెద్దపల్లి, ఏప్రిల్5: 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ పెద్దపల్లి పురపాలక సంఘం 82.2శాతం ఆస్తి పన్ను వసూలు చేసి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ చేతులమీదగా ప్రశంసా పత్రం పొందినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్లలో టార్గెట్ ప్రకారం పన్ను వసూలు చేసిన బిల్ కలెక్టర్ల, సహకరించిన మేనేజర్ కట్ట శివప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్‌కుమార్‌ను సన్మానించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎర్లీబర్డ్ స్కీమ్‌లో ఆస్తి పన్ను ఈ నెల 30లోపు చెల్లిస్తే ఐదుశాతం మినహాయింపు ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఇక్కడ మున్సిపల్ ఏఈ సతీశ్, టీపీఎస్ వినయ్, సిబ్బంది ఉన్నారు.

## ఆర్డర్స్ పత్రాలు అందజేత

జ్యోతినగర్, ఏప్రిల్ 5: ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్‌లో హయ్యర్ పెన్షన్ ఆర్డర్స్ కాపీలను రామగుండం ఎన్టీపీసీకి చెందిన ఐదుగురు రిటైర్డ్ ఉద్యోగులకు శనివారం ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో ఎన్టీపీసీ ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్ అందజేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పీఎఫ్ విభాగం రివైజ్డ్ పెన్షన్‌పేమెంట్ ఆర్డర్స్ పత్రాలను రిటైర్డు ఉద్యోగులకు ఇటీవల కరీంనగర్ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తానయ్య అందించారు. ఇక్కడ ఎన్టీపీసీ డీజీఎం హెచ్‌ఆర్ ప్రవీణ్‌చౌదరి, ప్రజ్ఞా, తదితరులు ఉన్నారు.

## బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష

గోదావరిఖని, ఏప్రిల్ 5: సింగరేణి ఆర్జీ-1 ఏరియాకు సంబంధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమంపై సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు ప్లానింగ్), పా డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓబీ రిమూవింగ్, బొగ్గు రవాణాపై చర్చించారు. బొగ్గు ఉత్పత్తిలో తప్పని సరిగా రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, అధికారులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, ఆంజనేయులు, శివనారాయణ, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, రమేశ్, ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, కర్ణ, కుమారస్వామి, వరప్రసాద్, రాజేశ్, లక్ష్మీరాజం, వీరారెడ్డి, బీమా, హన్మంతరావు ఉన్నారు. తర్వాత జీడీకే ఓసీపీ 5ను సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, మేనేజర్ రమేశ్, ఆఫిషియటింగ్ మేనేజర్ పీ శ్రీనివాస్, సర్వేయర్ చంద్రమౌళి ఉన్నారు.



జీపీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 5: మొట్లపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కాల్వశ్రీరాంపూర్‌లో సొన్నాయిటెంకం లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ జగదీశ్వర్‌రావు, ఎంపీడీవో పూర్ణచందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాజీ సర్పంచులు సదయ్య, సతీశ్, మనోహర్‌రావు ఉన్నారు.

## న్యాయవాద వృత్తి మహోన్నతమైనది



జస్టిస్ చంద్రయ్యను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 5: సమాజంలో న్యాయవాద వృత్తి ఎతో మహోన్నతమైనదని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, మాట్లాడారు. అనంతరం పలు చట్టాలు, రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించారు. తర్వాత సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ్ జస్టిస్ చంద్రయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, భూసారపు బాలకిషన్‌ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, జోగుల రమేశ్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివ, గుడ్ల వెంకటేశ్, బొబ్బిలి శ్యాం, కరుణాకర్, గంగాధర్, తిరుపతి, సారయ్య, నర్సయ్య ఉన్నారు.

## బోర్డులు సరే.. అక్రమార్కులపై చర్యలేవి..?

- ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ అధికారులు శనివారం హెచ్చరిక బోర్డులు పాతారు. అయితే నగర పాలక పరిధిలో భూకబ్జాలు, నాలాల ఆక్రమణలు జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాగా, కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఆలస్యంగా రెవెన్యూ అధికారులు దృష్టిసారించారు. ఈ మేరకు రామగుండం తహసీల్దార్ కుమారస్వామి ఆదేశాలతో శనివారం నగర పాలక సంస్థ పరిధిలోని జనగామ, అల్లూరు, రామగుండం ప్రాంతాల్లోని పలు డివిజన్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ Wanted Sales Executives @ Karimnagar, Unic Chem Technologies to make Best Future in Water Treatment Plants & Chemicals. Ph: 9573244611, raju@unicchem.com
NT-330931

HOUSE FOR SALE



★ కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189